


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 305 | శనివారం 23 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## సైప్రస్ అధ్యక్షునితో మోడీ ద్వైపాక్షిక సమావేశం

**ఇరు దేశాల భాగస్వామ్యం మరింత బలోపేతం : భారత్**

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షులు నికోస్ క్రిస్టోడౌలిడెస్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్,

- మిగతా 2లో..



## త్రిభాషా సూత్రంపై సుప్రీంలో పిటిషన్

**విచారణకు స్వీకరించిన ధర్మాసనం**

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధన (త్రిభాషా సూత్రం)ను తప్పనిసరి చేస్తూ తీసుకొచ్చిన నూతన విద్యా విధానం న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన

- మిగతా 2లో..





### బండి భగీరథ్ పోక్సో కేసు..
## కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఏపీలో 4 స్థానాలతో పాటు పది రాష్ట్రాల్లో ఎన్నిక - ఈసీ ప్రకటన

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం :

దేశంలో పది రాష్ట్రాల్లోని 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దేశంలో మొత్తం 10 రాష్ట్రాల్లో 24 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. జూన్ 1న ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపింది. జూన్ 1




నుంచి జూన్ 8 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొంది. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, జూన్ 11న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని తెలిపింది. జూన్ 18న ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాన్ని ప్రకటిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటకలో నాలుగేసి స్థానాలకు, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో మూడేసి, జార్ఖండ్‌లో రెండు, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరంలో

- మిగతా 2లో..



## కిడ్నీ మార్పిడిలో నిమ్స్ రికార్డు..

- వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత
- 2000 ఆపరేషన్లు పూర్తి చేసి దేశంలో మూడో స్థానంలో నిలిచిన ఆసుపత్రి
- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
- 95 శాతం ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా నిర్వహించడం విశేషం
- దక్షిణ భారత దేశంలో కిడ్నీ మార్పిడులలో నిమ్స్ మొదటి స్థానం

2లో

# అప్రమత్తత అవసరం



## నేడు చిత్తూరు జిల్లాలో సీఎం పర్యటన

- కండ్రిగలో 'సంజీవని'కి హాజరు

అమరావతి – సూర్య వాస్తవం :

ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు నాయుడు శనివారం చిత్తూరు

- మిగతా 2లో..

- ఎండల తీవ్రతపై అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- తక్షణ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలి
- స్థానిక పరిస్థితుల మేరకు చర్యలు ప్రకటించాలి

అమరావతి – సూర్య వాస్తవం :



రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. భారీ ఉష్ణోగ్రతలు, వడ గాడ్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రతలపై ముఖ్యమంత్రి శుక్రవారం నాడు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల నుండి ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో

- మిగతా 2లో..



## అగ్ని-1 క్షిపణి ప్రయోగం విజయవంతం

- రైలు నుంచీ ప్రయోగించే సామర్థ్యం సాధించిన భారత్
- అగ్ని-1 స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం
- ఒడిశాలోని చాందీపూర్ నుంచి శుక్రవారం ఈ పరీక్ష నిర్వహణ
- రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణి ప్రయోగం కూడా సక్సెస్
- రైలు ద్వారా క్షిపణిని ప్రయోగించే సామర్థ్యం సాధించిన కొద్ది దేశాల జాబితాలో భారత్
- డీఆర్డీఓ, సైనిక బలగాలను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

అమరావతి – సూర్య వాస్తవం :

భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని-1'ను శుక్రవారం విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఒడిశాలోని చాందీపూర్

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## జాబ్ క్రియేషన్ మా బ్రాండ్

**క్లీన్ ఎనర్జీని దేశానికి ఎగుమతి చేస్తాం**
**టి. కొండూరులో సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్**

కడప– సూర్య వాస్తవం :

రాయలసీమను రతనాల సీమగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, మా బ్రాండ్ జాబ్ క్రియేషన్, మీ బ్రాండ్ గొడ్డలి..రెండింటికీ ఎంతో తేడా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. కడప జిల్లాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం



మండలం టి. కొండూరు గ్రామంలో రూ. మూడువేల కోట్లతో నిర్మించిన సుఖ్‌బీర్ ఆగ్రో లిమిటెడ్ వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక రైతులు,

- మిగతా 2లో..

# సైప్రస్ అధ్యక్షునితో మోడీ ద్వైపాక్షిక సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్తుందని, అనేక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఉన్న ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే ఏడాదికి భారత్-సైప్రస్ దౌత్య సంబంధాలు 65 ఏళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో, ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత దూకుడుగా మారడానికి ఈ సమావేశం కీలకమైన ముందడుగు అని విదేశాంగ శాఖ తెలిపింది. ఉమ్మడి విలువలు, బలమైన ప్రజల మధ్య సంబంధాలతో కాలపరీక్షకు నిలిచిన సన్నిహిత సంబంధాలను భారత్- సైప్రస్ పంచుకుంటున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది అలాగే, భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ఈ ద్వైపాక్షిక సమావేశం దోహదపడుతుందని పేర్కొంది. సైప్రస్ ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష పదవిని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజుల భారత పర్యటన కోసం ఈ నెల 20న సైప్రస్ అధ్యక్షులు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ముందుగా ముంబయికి చేరుకున్నారు. ముంబయి విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముంబయిలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఒక వ్యాపార వేదికలో ఆయన పాల్గొన్నారు. ముంబయి నుంచి గురువారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం మోడీతో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో సైప్రస్ అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కాన్‌స్టాంటినోస్ కొంబోస్, రవాణా మంత్రి అలెక్సిస్ వాఫియాడెస్, సీనియర్ అధికారులు, వ్యాపార నాయకులతో కూడిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఉంది.

# త్రిభాషా సూత్రంపై సుప్రీంలో పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరపున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నట్లుండి మూడు భాషలు ఎలా నేర్చుకుంటారని, ఆ తర్వాత పదో తరగతి పరీక్షలు ఎలా రాస్తారని ఆయన కోర్టులో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ వాదనలను పరిశీలించిన సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది.

## బండి భగీరథ్ పోక్సో కేసు..

# కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కో రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

**రాష్ట్రంలో పదవీకాలం ముగియనున్న ఎంపిలు వీరే**

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. జూన్ 21తో వైసిపి నుంచి ఎంపికైన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్‌తో పాటు టిడిపి నుంచి ఎంపికైన సానా సతీష్ పదవీ కాలం ముగియనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమిలోని పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. దాంతో ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు ఆయా పార్టీలు సొంతం చేసుకునే అవకాశం ఉంది.

## కిడ్నీ మార్పిడిలో

# నిమ్స్ రికార్డు..

**హైదరాబాద్- సూర్య వాస్తవం :**

హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం వైద్య చరిత్రలో అరుదైన మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. ఈ చారిత్రక ఘనతను సాధించిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘనతతో నిమ్స్ ఆసుపత్రి.. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ ప్రథమ స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. నిమ్స్‌లో జరిగిన ఈ 2,000 ఆపరేషన్లలో 1,900 మంది (95 శాతం) రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం గమనార్హం. గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే నిమ్స్ వైద్యులు 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేశారు. కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తూ, వారి పాలిట వరంగా నిలుస్తున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంలో నిమ్స్ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.

# అప్రమత్తత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలన్నారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

తీవ్రస్థాయి ఎల్‌నినో కారణంగా వడగాల్పుల తీవ్రత గణనీయంగా పెరిగిందని అధికారులు సిఎంకు వివరించారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1,349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు వివరించారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.

**తాగునీటి కొరత లేకుండా చర్యలు**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగు నీటి కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయ్యిందని, ఈ ఏడాదిలోనూ ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదైనట్టు అధికారులు వివరించారు. గత మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే... పచ్చదనం పెరుగుతుందని... తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమనం లభిస్తుందని అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని వెల్లడించారు.

ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సమీక్షలో సిఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జాబ్ క్రియేషన్ మా బ్రాండ్

(మొదటిపేజీ తరువాయి)

యువత సహకారంతో కేవలం 11 నెలల కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యిందన్నారు. రూ.మూడు వేల కోట్లతో 2,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఎంహెచ్‌పి1, ఎంహెచ్‌పి2 అనే రెండు 300 మెగావాట్ల విభాగాలుగా విభజించి నిర్మించారని తెలిపారు. ఇందులో అధునాతనమైన 12 లక్షల పై చిలుకు టాప్‌కాన్ బైఫేషియల్ సోలార్ మాడ్యూల్స్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏటా 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని తెలిపారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కుదిరిన 25 ఏళ్ల ఒప్పందం ప్రకారం జాతీయ గ్రిడ్‌లోకి విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే వెయ్యి మందికి పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందారని, దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా 760 మంది రైతు కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు. వ్యవసాయ వ్యర్థాల నుండి 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పరిజ్ఞానం కూడా ఈ ప్రాజెక్టులో ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతామని, ఎన్‌డిఎ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం వేగవంతమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోందని చెప్పారు. ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. అంతకు ముందు ముద్దనూరు మండలంలోని పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, సుఖ్ బీర్ అగ్రో ఎనర్జీ కో-ఫౌండర్, డైరెక్టర్ సుఖ్ భీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిఇఒ లక్షిత్ ఆవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పాల్గొన్నారు.

# అగ్ని-1 క్షిపణి ప్రయోగం విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక బలగాల కమాండ్ (ఎస్‌ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ఈ పరీక్షలో క్షిపణికి సంబంధించిన అన్ని కార్యాచరణ, సాంకేతిక పారామితులను విజయవంతంగా ధృవీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్ ఇటీవలే క్షిపణి ప్రయోగాల్లో సరికొత్త సామర్థ్యాన్ని సాధించింది. గతేడాది సెప్టెంబర్ 24న, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), ఎస్‌ఎఫ్‌సీ సంయుక్తంగా 'అగ్ని-ప్రైమ్' క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా ప్రయోగించాయి. దేశంలో ఈ తరహా ప్రయోగం జరగడం ఇదే ప్రథమం. ఈ అగ్ని-ప్రైమ్ క్షిపణి 2,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. రైల్ నెట్‌వర్క్‌పై దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి, శత్రువుల కంటపడకుండా చాలా తక్కువ సమయంలో ప్రయోగించే సౌలభ్యం ఈ రైల్ మొబైల్ లాంచర్ ప్రత్యేకత. ఈ విజయవంతమైన ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓ, ఎస్‌ఎఫ్‌సీ, సాయుధ బలగాలను ఆయన అభినందించారు. రైల్ నెట్‌వర్క్ నుంచి క్షిపణిని ప్రయోగించే వ్యవస్థను అభివృద్ధి చేసిన కొద్ది దేశాల సరసన భారత్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్ మొబైల్ అగ్ని-పి క్షిపణి సైన్యంలో సేవలందిస్తుండగా, ఈ కొత్త సామర్థ్యం దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.

# నేడు చిత్తూరు జిల్లాలో సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు అమరావతి క్యాంపు ఆఫీసు నుంచి బయలుదేరి ఉదయం 11 గంటలకు జిల్లాలోని యాదమర్రి మండలం కంద్రిగ గ్రామం చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా వేదికలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:35 గంటలకు సంతగేటు ప్రభుత్వాస్పత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2:20 గంటలకు సంతగేటు దగ్గర నిర్వహించే కేడర్ సమావేశంలో పాల్గొని పార్టీ కార్యకర్తలకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4 గంటలకు తిరుగు ప్రయాణమై అమరావతికి చేరుకుంటారు.

# లోకేష్ మౌఖిక ఆదేశాలతోనే గన్‌మెన్లు తొలగించారు..!

- బాధితుల పక్షాన నిలబడటమే నా తప్పా..? అంటూ ప్రశ్న..!
- నన్ను అడ్డుకుంటే ప్రజలను అడ్డుకున్నట్టే..!
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం- సూర్య వాస్తవం :**

మంత్రి మౌఖిక ఆదేశాలతోనే తనకు గన్‌మెన్లను తొలిగించారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిఆరోపించారు. శుక్ర వారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనే వాడు జిల్లా కేంద్రంలో ఉంటూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేస్తున్న దుర్మార్గాలను ఎండగడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నాడంటూ ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నివేదిక ఇచ్చారు. ఈ క్రమంలో ఇలాంటి వ్యక్తిని అనంతపురం పరిసర ప్రాంతాల్లో తిరగనీయకుండా కట్టడి చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. నారా లోకేష్ మౌఖిక ఆదేశాలతో ఎస్పీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి అంగరక్షకులను తొలిగించారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసిన పాపం ఏంటంటే...జిల్లాలో జరుగుతున్న దుర్మార్గాలు, దారుణాలు, దౌర్జన్యాలపై ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూ బాధితుల పక్షాన నిలబడడంతో ప్రభుత్వానికి కంటకప్రాయంగా మారాడు. లోకేష్ గారూ...మీరు తొలిసారి మంత్రి అయ్యారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వంలో జరుగుతున్న లోపాలను సరిదిద్దుకుంటూ పోతే మీకే భవిష్యత్తు ఉంటుంది. మీ చుట్టూ ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మీకు భజన చేస్తారు, జిల్లాలో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలను మీకు చెప్పరు. ఎందుకంటే వారు మీవద్ద పదవులు, తృణమో ఫణమో ఆశిస్తారు. కానీ ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్‌సీపీకి బాధ్యత ఉంటుంది. ప్రభుత్వం మంచి చేయకపోగా ప్రభుత్వంలోని అధికారులు, ప్రజాప్రతినిధుల వల్ల రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ పరిధిలోని ప్రజలు ఏవిధంగా నష్టపోతున్నారో గమనిస్తూ వాటిపై గళం విప్పుతాం. అవసరమైతే రోడ్డు ఎక్కుతాం. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోనే ఇన్ని అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో నారా లోకేష్ గమనించాలి. కురుబ లింగమయ్య హత్య చేసింది పరిటాల సునీత తమ్ముడు కాదా? ముద్దాయిలు వారి కుటుంబ సభ్యులే కదా? ఈ కేసులో చాలామంది ముద్దాయిలను తప్పించారు. బాధిత కుటుంబానికి అన్యాయం జరగడంతో వారి పక్షాన పోరాడా.

పరిటాల సునీత స్వగ్రామం పక్కన ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనరు బాలికపై 14 మంది నెలల తరబడి అత్యాచారం చేశారు. ఈ ఘటనను 'సాక్షి' వెలుగులోకి తేవడంతో గట్టిగా ప్రశ్నించాం. ఫలితంగా ఎస్పీ చర్యలు తీసుకుని బాధ్యులందరినీ జైలుకు పంపారు. రాప్తాడులో ఓ భూ వివాదానికి సంబంధించి పరిటాల సునీత అనుచరులు నారాయణరెడ్డి, ముత్యాలమ్మ దంపతులను వారి పొలంలోనే హత్య చేశారు. బాధిత కుటుంబం తరుపున నేను మాట్లాడా. నా ప్రాణానికి ముప్పు ఉందని భద్రత అవసరం భావించి నివేదికల ఆధారంగా పదేళ్ల పాటు గన్‌మెన్లను ఇచ్చిన ఎస్పీ కార్యాలయమే ఈరోజు కనీసం నోటీసు ఇవ్వకుండా గన్‌మెన్లను తొలిగించింది. వందలాది కోట్ల విలువైన పాపంపేట భూముల వ్యవహారంలో అడ్డుపడుతున్నాడని భావించే ఎలాగైనా తప్పించి కబ్జా చేయాలని చూస్తున్నారు. కోర్టుకు సెలవులు ఉన్న ఈ పరిస్థితుల్లో గన్‌మెన్లను తొలిగిస్తే బయటకు రాలేడని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాకు అనిపిస్తోంది. గన్‌మెన్లు లేకపోయినా నా ప్రజలే నాకు రక్షణగా ఉంటారు. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటా ఖబడ్దార్ లోకేష్ గారు...

## జీవవైవిధ్య చిత్రలేఖన పోటీలలో

# పోలీస్ పిల్లల ప్రతిభ

### - విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్



**అనంతపురం - సూర్య వాస్తవం :** అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోడైవర్సిటీ -- 2026) పురస్కరించుకొని నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలలో పోలీస్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న "పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్" నుండి ఈ పోటీలలో ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా, ముగ్గురు విద్యార్థులు టాప్ బహుమతులను కైవసం చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు "జీవవైవిధ్యం" అనే అంశంపై ఈ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇందులో పోలీస్ చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులు జూనియర్ కేటగిరిలో తమ కుంచెతో పర్యావరణ స్పృహను చాటిచెప్పి క్రింది బహుమతులను సాధించారు. సస్మిత్ (6వ తరగతి): పోటీలలో అత్యంత విశిష్ట ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి తో పాటు రూ. 500 నగదు పురస్కారాన్ని అందుకున్నాడు. ఎం. ధనుష్ (6వ తరగతి): తన సృజనాత్మకతతో ద్వితీయ బహుమతి ని సొంతం చేసుకున్నాడు. పి. వేదాంత సాయి (6వ తరగతి): ఉత్తమ ప్రతిభకు గాను కన్సొలేషన్ బహుమతికి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొంది, సమ్మర్ క్యాంప్‌కు, పోలీస్ కుటుంబానికి గర్వకారణంగా నిలిచిన విజేత విద్యార్థులను జిల్లా ఎస్పీ పి. జగదీష్, శుక్రవారం తమ చాంబర్‌లో ప్రత్యేకంగా పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు విద్యార్థులను ప్రశంసిస్తూ... పోలీస్ పిల్లల సృజనాత్మకతను, దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఈ సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహద పడుతోందని, ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన పిల్లలకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించే దిశగా చదువుకోవాలి

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యకు పెద్దపీట...
- ఉపాధ్యాయ వ్యవస్థ విద్యార్థులకు భవిష్యత్తు
- పిల్లలకు మనమిచ్చే పెద్ద ఆస్తి విద్య మాత్రమే! -ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఎంతో అంకితభావంతో శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అలాంటి పాఠశాలల్లో చదువుకోవడం గొప్ప అదృష్టమన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినులకు రాయదుర్గంలోని జయంతి రుద్రయ్య శెట్టి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆయన ప్రతిభ పురస్కారాలను అందజేశారు. పదవ తరగతిలో 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన 75మంది విద్యార్థిని విద్యార్థులతో పాటు, స్కూల్ టాపర్, 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 100% విద్యార్థులు పాసైన సబ్జెక్టు ఉపాధ్యాయు లకు మెమెంటోలు, ప్రశంస పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల దశలోనే నవ సమాజ నిర్మాణానికి పునాది పడుతుందన్నారు. విలువలు, క్రమశిక్షణ అన్నీ ఈ దశలోనే అలవడ తాయన్నారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి సుమారు రూ.90 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాయదుర్గం నియోజకవర్గ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు. మన విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసిపోరని, సరైన దిశలో శ్రమిస్తే అత్యున్నత స్థానాలు అధిరోహించే సామర్థ్యం ఉందన్నారు. ప్రజాప్రతినిధుల కంటే బ్యూరోక్రసీకే సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. భౌగోళికంగా, నైసర్గికంగా రాయదుర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉండటంతో ఇతర ప్రాంతాలకు తీసుపోనీ విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. చదువు విలువ తెలిసిన వ్యక్తి కావడంతోనే ఆనంద్ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నెగ్గి కలెక్టర్ పదవి పొందారన్నారు. రాయదుర్గం ప్రాంత విద్యార్థులు కూడా ఆయనలాగే విద్యలో ప్రతిభావంతులై ఉన్నత స్థానాలకు చేరాలని ఎమ్మెల్యేగా తాను హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో తగిన శిక్షణ లేని వారు కూడా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు, అనుభవం, బాధ్యతతో కూడిన ఉపాధ్యాయ వ్యవస్థ విద్యార్థుల భవిష్యత్తును బలంగా తీర్చిదిద్దుతోందన్నారు. అత్యంత ప్రతిభావంతులు కావడం వల్లే పోటీ పరీక్షల్లో లక్షల మందితో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి మీ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అందమైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చక్కగా శ్రమిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ... భవిష్యత్తులో ఈ ప్రాంతానికి, గర్వకారణంగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ మల్లెన్న, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, బండి భారతి, కురుబ ప్రశాంతి, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

## అనివార్య పరిస్థితుల్లో సామాజికంగా

# ముస్లింల పాత్ర ఎలా ఉండాలి?

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** సమాజంలో కొన్ని సందర్భాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయి. అప్పుడు నిజంగా ప్రజలకు ఉపయోగపడే విద్య, ఉపాధి, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలు వెనుకబడిపోతాయని తెలుగుదేశం పార్టీ కడప జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్పీ మహబూబ్ హుస్సేన్ తెలిపారు. ప్రొద్దుటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగాలను రెచ్చగొట్టే విషయాలు ముందుకు వస్తాయని, అలాంటి సందర్భాల్లో ఒక బాధ్యతగల ముస్లిం ఎలా స్పందించాలి అనేది చాలా ముఖ్యమైన ప్రశ్న అన్నారు. "ఉన్మాదానికి సమాధానం ఉన్మాదం కాదు సహనం, వివేకం, శాంతి." కలిగి ఉండాలనేది ఇస్లాం సందేశం అనేది మరువకూడదన్నారు. ఈ దేశంలో మెజారిటీ హిందూ సోదరులకు ముస్లింలపై ద్వేషం ఉండదు. కొందరు ఆవేశపూరిత వ్యక్తుల చర్యల వల్ల సమాజాల మధ్య దూరం పెరుగుతుంది. అలాంటి సమయంలో ముస్లింల బాధ్యత మరింత పెరుగుతుంది. మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పొరుగువారి హక్కులు, ఇతరుల మనోభావాల గౌరవం, సామాజిక బాధ్యత దేశభక్తి గురించి ఎన్నో సందర్భాల్లో బోధించారు. ఖుర్బానీ ఒక పవిత్రమైన ఆరాధన. అది కేవలం జంతువు బలి కాదు త్యాగం, విధేయత, అల్లాహ్ ఆజ్ఞకు సమర్పణ అనే భావన. ఖుర్‌బానీ గురించి ఖుర్‌ఆన్‌లో "కచ్చితంగా ఆవునే ఇవ్వాలి" అని ఎక్కడా చెప్పలేదు. "అల్లాహ్‌కి వాటి మాంసమో, రక్తమో చేరదు. మీ తక్వా (దైవభీతి) మాత్రమే ఆయనకు చేరుతుంది."
--- ఖురాన్ 22:37

**అలాగే ప్రవక్త హదీస్‌ల ప్రకారం:** ఒక మేక / గొర్రె
--- ఒక కుటుంబానికి సరిపోతుంది



ఒక ఆవు --- ఏడుగురు కలిసి ఖుర్‌బానీ చేయవచ్చు
ఒక ఒంటె --- ఏడుగురు కలిసి చేయవచ్చు అంటే ఆవు ఇవ్వడం అనుమతించబడింది, కానీ అది తప్పనిసరి కాదు. ఖుర్‌బానీ యొక్క అసలు ఉద్దేశ్యం:
అల్లాహ్‌కు విధేయత చూపడం
త్యాగ భావన నేర్చుకోవడం
పేదలకు మాంసం పంచడం
ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా చెబుతున్నాడు:
"అల్లాహ్‌కి వాటి మాంసమో, రక్తమో చేరదు. మీ తక్వా (దైవభీతి) మాత్రమే ఆయనకు చేరుతుంది."
ఖురాన్ 22:37

అందువల్ల, ఇస్లాంలో "ఆవునే ఖుర్‌బానీ ఇవ్వాలి" అనే నియమం లేదు. సామర్థ్యానికి, ప్రాంతపు పరిస్థితులకు, షరీఅత్ అనుమతించిన పశువులలో ఏదైనా ఇవ్వవచ్చు.

అయితే ఒక సమాజం పవిత్రంగా భావించే అంశం మరొక సమాజానికి బాధ కలిగిస్తే, అక్కడ వివేకం అవసరం. ఇస్లాం ఎప్పుడూ సమాజంలో శాంతి, పరస్పర గౌరవం, సహజీవనాన్ని ప్రోత్సహిస్తుంది. మన దేశంలో గోవును అనేక హిందూ సోదరులు గోమాతగా భావిస్తారు. వారి భావోద్వేగాలను అవమానించడం ద్వారా ముస్లింలకు ఎలాంటి లాభం లేదు. అదే విధంగా ముస్లింల మతాచారాలను అవగాహన లేకుండా తప్పుగా చూపించడం కూడా సరైంది కాదు.

అందుకే ఈ అంశాల్లో పరస్పర అవగాహన, సంభాషణ, బాధ్యతాయుతమైన మాట చాలా అవసరం. ఈ సమయంలో ముస్లిం మేధావులు, మౌల్వీలు, సామాజిక నాయకులు, సంస్థలు సమాజానికి సరైన దిశ చూపాలి. మసీదుల్లో ద్వేషం కాదు బాధ్యత గురించి మాట్లాడాలి. సోషల్ మీడియాలో వాదనలు కాదు సమాజ శాంతి గురించి చర్చించాలి.

ఎవరినైనా రెచ్చగొట్టే పోస్టులు కాదు సహజీవనాన్ని బలపరిచే సందేశాలు పంచాలి. మనకు గుర్తుండాల్సిన విషయం ఏమిటంటే మతం మనిషిని మంచివాడిగా మార్చాలి గానీ, మనిషిని మరో మనిషికి శత్రువుగా మార్చకూడదు. ఈ దేశం అందరిదీ. ఇక్కడ హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవుడు కలిసి జీవించాలి. అందుకే ముస్లింల పాత్ర కేవలం తమ మతాన్ని ఆచరించడం మాత్రమే కాదు సమాజంలో శాంతిని కాపాడటం, అపోహలను తొలగించడం, ఇతరుల భావోద్వేగాలను గౌరవించడం కూడా. సహనం బలహీనత కాదు. సమాజ శాంతి కోసం కొంత వెనక్కు తగ్గడం ఓటమి కాదు. అది దూరదృష్టి బాధ్యత నిజమైన ఇస్లామీయ సంస్కారం. ఇతరులతో ఉత్తమంగా ప్రవర్తించేవారే, మీలో ఉత్తములు"అన్నదే ఇస్లాం సందేశం అని తెలిపారు.

## - రాబోయే 15 నుండి 20 నెలల్లో

# రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు
- పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్






**రాయదుర్గం - సూర్య వాస్తవం:** రాయదుర్గం మండలంలోని ఉడేగోళం గ్రామంలో 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, కలెక్టర్, జెసి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామాన్ని ఎంచుకోవడం అదృష్టమని, ప్రతి శుక్రవారం నాలుగు వారాలపాటు జిల్లా కలెక్టర్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, దీంతో ఈ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలందరూ అధికారులతో సహకరించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతుంటాయని, ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఆ విలేజ్ సర్వేయర్, మండల్ సర్వేయర్, మండల్ సిబ్బంది అందరూ కూడా ఆ ఒక్క రోజు పూర్తిగా గ్రామంలోనే ఉంటారన్నారు. అదే కాకుండా వారు తర్వాత మళ్లీ అదే గ్రామానికి వస్తారన్నారు. సుమారుగా జిల్లా వ్యాప్తంగా ఖచ్చితంగా ఒక సంవత్సరంలో ప్రతి ఒక్క గ్రామంలోనూ కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో కొన్ని గ్రామాల్లో ఎక్కడైతే ఎక్కువ గ్రీవెన్స్ ఉన్నాయో, ఆ గ్రామాలని ముందుగా ఎంపిక చేసుకోమని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క గ్రామాన్ని కూడా సుమారు ఒక సంవత్సరం సమయం లోపల విజిట్ చేసుకొని... నిజాయితీగా సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఎక్కడైతే గ్రీవెన్స్ ఎక్కువ ఉన్నాయో ఆ గ్రామాలని ఎంపిక చేసుకొని సంబంధిత తహసిల్దార్ ఆ ఒక్క గ్రామానికి వెళ్ళడం జరుగుతుందని, రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు వెళ్ళినప్పటికీ ఏవైతే మనం పరిష్కారం చేయగలుగుతామో, అవన్నీ ఖచ్చితంగా పరిష్కారం చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏవైతే పరిష్కారం చేయలేమో, అలాంటివి కూడా అక్కడ ఉన్న ప్రజలకు చెప్పడానికి అవకాశం వస్తుందన్నారు. కొంతమందికి సంబంధిత విషయాల పట్ల అవగాహన కల్పించిన తర్వాత గొడవలు కూడా తగ్గడానికి అవకాశం ఉన్నాయని, ఈ యొక్క ఉద్దేశంతోనే మనం ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు. తహసిల్దార్ గ్రామ గ్రామానికి వెళ్ళినప్పుడు ఈ కార్యక్రమానికి సంబంధించి అవగాహన తీసుకురావడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమంలో ఎక్కువ భాగం పాల్గొంటారనే ఉద్దేశంతో సీఎం గారు ఈ విధంగా కూడా చేయమని చెప్పడం జరిగిందని, ఇందులో భాగంగా మన జిల్లాలో కూడా ఈరోజు ఈ కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాబోయే 15 నుండి 20 నెలల్లో రెవెన్యూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం మన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమం శరవేగంగా సాగుతోందన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు, ఈ కార్యక్రమానికి చాలా వ్యత్యాసం ఉందని, గతంలో గ్రామాల నుంచి అర్జీలు తీసుకుని తహసిల్దార్ లేదా ఆర్డీఓ ఆఫీసుల్లో పరిష్కరించేవారని, కానీ ఇప్పుడు, సమస్యల పూర్తి నివారణ కోసం ప్రతివారం ఒక తహసిల్దార్ ఒకే గ్రామాన్ని వరుసగా నాలుగు వారాల పాటు సందర్శిస్తారన్నారు. మొదటి వారం గ్రామంలో ముందస్తుగా దండోరా వేయించి ప్రచారం కల్పిస్తారని, ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి, వారికి రసీదులు అందజేస్తారన్నారు. రెండో ఁ మూడో వారంలో స్వీకరించిన అర్జీలను ఒక వారం వ్యవధిలో వీలైనంత వరకు పరిష్కరించి, తదుపరి వారాల్లో మళ్లీ అదే గ్రామానికి వెళ్లి పురోగతిని సమీక్షిస్తారన్నారు. నాల్గవ వారం తహసిల్దార్ తన టీంతో (విలేజ్ సర్వేయర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ సిబ్బంది) కలిసి గ్రామంలోనే ఉండి, సాధ్యమైన అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని, ఒకవేళ సాంకేతిక లేదా చట్టపరమైన కారణాల వల్ల ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే, ఆ విషయాన్ని నేరుగా గ్రామస్తుల సమక్షంలోనే దరఖాస్తుదారునికి స్పష్టంగా వివరిస్తారన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 50 శాతం పైగా రీ-సర్వే పనులు పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో రాబోయే సంవత్సరంలోగా రీ-సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు వారాలుగా ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే 32 గ్రామాల్లో తహసిల్దార్లు రెండు విడతల సందర్శనలను పూర్తి చేశారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారులు కూడా ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం ఒక గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక్కొక్క తహసిల్దార్ పరిధిలో 15 నుండి 20 రెవెన్యూ గ్రామాలు ఉంటాయని, రాబోయే 15 నుండి 20 నెలల కాలంలో ప్రతి గ్రామాన్ని ఈ కార్యక్రమం కింద కవర్ చేస్తామని చెప్పారు. మొదటి విడతగా జిల్లాలోనే అత్యధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని "రెవెన్యూ గ్రీవెన్స్ లేని గ్రామం"గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగళి ఎంఆర్సీకి చేరిన 12,165 పాఠ్యపుస్తకాలు...



**మడకశిర - సూర్య వాస్తవం :** అగళి మండలంలో పాఠ్యపుస్తకాల పంపిణీకి సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటివరకు 12,165 పాఠ్యపుస్తకాలు అగళి మండల వనరుల కేంద్రానికి (ఎంఆర్సీకి) చేరుకున్నాయి. ఇంకా 4,000 పుస్తకాలు రావాల్సి ఉంది. ఇవి వచ్చే వారంలో అందుతాయని మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ నాయుడు తెలి పారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే లోపే అన్ని పుస్తకాలను ఆయా పాఠశాలలకు చేరవేస్తామని ఆయన పేర్కొన్నారు.

## కూలిన పూరి గుడిసె..

### - తృటిలో తప్పిన ప్రాణాపాయం



**మడకశిర - సూర్య వాస్తవం:** రొళ్ల మండలం ఎల్.కె. పల్లి వడ్రహట్టి గ్రామంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వర్షంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, వీరనాగమ్మలకు చెందిన పూరి గుడిసె పూర్తిగా కూలిపోయింది.

**తృటిలో తప్పిన ప్రమాదం**

పిడుగు పడిన సమయంలో గుడిసెలో ఉన్న కృష్ణమూర్తి, వీరనాగమ్మలు దేవుడి దయతో ఎటువంటి ప్రాణనష్టం లేకుండా తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. అయినప్పటికీ, నిరు పేదలైన ఈ కుటుంబానికి ఉండటానికి నీడ లేకుండా పోయింది. చేతిలో ఉన్న కాస్తో కూస్తో సామాగ్రి, నిత్యావసరాలు కూడా ఈ ప్రమాదంలో దెబ్బతిన్నాయి.

**ప్రభుత్వ సాయం కోసం గ్రామస్తుల విన్నపం**

సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, వారికి పక్కా గృహాన్ని మంజూరు చేయడంతో పాటు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

### - జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనుద్దీన్

**వేముల- సూర్య వాస్తవం:** ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' (పొడి రోజు) పాటించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ పిలుపునిచ్చారు. వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఆయన పలు నివాస ప్రాంతాలను సందర్శించి, ఇళ్లలోని నీటి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఇటువంటి వాతావరణంలో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగినంత మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు.

అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ... ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో శుక్రవారం రోజున వాటర్ ట్యాంకులు, కూలర్లు, పూల కుండీలలోని నీటిని తొలగించి 'డ్రై డే' పాటించాలని కోరారు.దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని, వీటికి నివారణే ఏకైక మార్గమని ఆయన చెప్పారు. నిల్వ ఉన్న నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయని, కాబట్టి నీటి పాత్రలపై మూతలు ఉంచాలని సూచించారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ నరేష్, సి.హెచ్.ఓ వీణాకుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నవనీత, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మీదేవి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# టమోటా ధరలకు రెక్కలు

- కిలో టమోటా రూ.50 నుంచి 60పై మాటే
- రైతుకు కిలోకు రూ.20 మాత్రమే
- రాయచోటి నియోజకవర్గంలో 1200 ఎకరాలలో టమోటా సాగు







**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో టమోటా సాగు మూడుపూవులు ఆరుకాయలుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ టమోటా కు ధరలు రోజురోజుకు లెక్కలు రావడంతో రైతు కాస్త కుదుట పడుతూ ఊపిరి పీల్చు కుంటున్నట్లు రైతుల నుండి తెలుస్తుంది. పంట ముందులో ఆశాజనకంగా లేనప్పటికీ ప్రస్తుతం పంట బాగానే ఉందని దీనికి తోడు గిట్టుబాటు ధర కూడా ఉందని రైతులు అనుకుంటున్నారు. మార్కెట్లో 30 కేజీల టమోటా బుట్ట 600 నుంచి 650 వరకు ధర పలుకుతుందని రైతులు చెబుతున్నారు. ఇదే టమోటా గత నెల రోజులకు ముందు కేవలం 200 రూపాయలు మాత్రమే పోయేదని ప్రస్తుతం ధర బాగానే ఉందని రైతులు చెబుతున్నప్పటికీ మార్కెట్లో మాత్రం కిలో టమోటా 50 నుంచి 70 రూపాయల వరకు విక్రయిస్తూ వ్యాపారస్తులు ఉద్యోగులు నింపు కుంటున్నారు. రైతుకు తక్కువ డబ్బులు ఇస్తున్నప్పటికీ మార్కెట్లో మాత్రం ఎక్కువగా అమ్ముతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలు టమోటా ను కేజీ కొనేవారు అర కేజీ అరకేజీ కొనేవారు కాల్ కేజీ చొప్పున కొనుక్కుంటూ జీవనం జరుపుకుంటున్నట్లు చెబుతున్నారు. ఈ టమోటాను ఎక్కువగా చిన్నమండెం సమ్మె పల్లె మండలాల్లో సాగు చేస్తున్న ప్పటికీ నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా సాగుచేసిన సుమారు 1200 ఎకరాలలో పంట సాగు చేస్తున్నట్లు రైతుల నుంచి తెలిసింది పంట ధరలు అలాగే నిలకడగా ఉన్నట్లయితే మరి కాస్త పెట్టుబడులు తో పాటు మరికొంత ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నందున కాస్త ఊపిరి పీల్చుకుంటామని రైతులు చెబుతున్నారు.

## పరిశ్రమల స్థాపనలో ఏపీ స్పీడ్ పెంచింది

### - రాయలసీమ అభివృద్ధికి సరికొత్త వెలుగులు

### - టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**పులివెందుల - సూర్య వాస్తవం:** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎస్ఏఈఎల్ కంపెనీ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఘనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి తో కలిసి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సెల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. హరిత విద్యుత్ రంగంలో ఏపీ వేస్తున్న ఈ ముందడుగుతో రాయలసీమ ప్రాం తంలో పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు మరింత వేగవంతం కానున్నాయి. పరిశ్రమల స్థాపనలో ఏపీ స్పీడ్ పెంచింది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజానికి కృషి

### - టీబీ అంతం మనందరి పంతం"



**వేముల- సూర్య వాస్తవం:** టీబీ ముక్త్ భారత్ అభియాన్ (క్షయ రహిత భారత్ ) కార్యక్రమం లో భాగంగా శుక్రవారం వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ .శరణ్య ఆధ్వర్యంలో లో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి "మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్కులిన్ "అనే క్రిమి వలన గాలి ద్వారా ఒకరు నుండీ ఇంకొక్కరికి వ్యాపిస్తుంది.2 వారాలకు మించి దగ్గు, రాత్రులు జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, అక స్మ్ త్తు గా బరువు తగ్గడం,ఛాతి లో నొప్పి, దగ్గి నప్పుడు గళ్ళ లో రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గళ్ళ పరీక్ష చేయించుకోవాలి, ఈ రోజు నుండీ 3 రోజులు పాటు హై రిస్క్ గ్రామాలలోని ప్రజలకు ఎక్స్- రే తీసి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగు తుంది. ఇందులో వ్యాధి నిర్ధారణ అయినచో 6 నెలలు పాటు ఉచితంగా మందులు అంద జేస్తారు. అలాగే చికత్స తీసుకొంటున్న వారికీ పోషకహారం కొరకు నెలకు 1000 రూపాయలు వారి బ్యాంకు అకౌంట్ కి నేరుగా ప్రభుత్వం జమ చేస్తుంది. మందులు సక్రమంగా మింగినచో వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి వై .హెచ్ ఈ ఓ ఉషారాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, రమేష్, టీబీ సూపర్‌వైజర్ లక్ష్మి తేజ, సీనియర్ ల్యాబ్ సూపర్‌వైజర్ కుమార్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి

### - ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.విజయభాస్కర్ రెడ్డి



**తొండూరు - సూర్య వాస్తవం:** తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో 'బడి బాట' కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. బడి ఈడు పిల్లలందరినీ ప్రైవేటు పాఠశా లల్లో కాకుండా మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. విజయభాస్కర్ రెడ్డి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని,దీనిని గ్రామస్తులంతా గమనిస్తూనే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. 'మీ పిల్లలను మన ఊరి బడిలో చేర్పించి,పాఠశాల మరింత అభివృద్ధి చెందడానికి సహకరించాలి' అని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,అర్హత కలిగిన ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజనం,ఉచిత పుస్తకాలు, యూనిఫాం వంటి సౌకర్యాలు ఉన్నాయని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి జగన్మోహన్ రెడ్డి రాంబాబు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు కూలిన రామాలయ ధ్వజస్తంభం



**చెన్నూరు- సూర్య వాస్తవం :** చెన్నూరు మండలంలోని బుడ్డాయపల్లె గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున సంభవించిన పిడుగుపాటుతో గ్రామంలోని శ్రీరామాలయ ధ్వజస్థంభం విరిగి నేలకూలింది. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజామున భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించడంతో గ్రామస్తులు నిద్రలేచి బయటకు వచ్చారు. ఏదో భారీ వస్తువు కూలినట్లు అనిపించడంతో గ్రామ మధ్యలో ఉన్న శ్రీరామాలయం వద్దకు చేరుకున్నారు.

అక్కడ ధ్వజస్థంభం నేలపై విరిగి పడివుండటాన్ని చూసి ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. పిడుగుపాటే ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ధ్వజస్థంభం పూర్తిగా దెబ్బతినడంతో ఆలయానికి ఆధ్యాత్మికంగా, సంప్రదాయపరంగా నష్టం వాటిల్లిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం, పలువురు దాతల సహకారంతో కొన్ని సంవత్సరాల క్రితం ఈ ధ్వజస్థంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రతి శ్రీరామనవమి, బ్రహ్మోత్సవాల సమయంలో ధ్వజస్థంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించేవారని తెలిపారు. ఇటీవల కురిసిన గాలివాన తీవ్రత అధికంగా ఉండటంతో పాటు పిడుగుపాటు కారణంగా ధ్వజస్థంభం కూలిపోయి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. ఘటన అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్థంభం పునర్నిర్మాణానికి గ్రామస్తులు, దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది. భక్తుల సహకారంతో త్వరలోనే కొత్త ధ్వజస్థంభం ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఘటన ప్రస్తుతం గ్రామంలో చర్చనీ యాంశంగా మారింది. ఆలయాల సంరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి

# గన్‌మెన్ భద్రతను తొలగించడం అత్యంత దుర్మార్గం

- భద్రత తొలగించడం వెనుక రాజకీయ కక్షసాధింపు చర్యలే
- వైసీపీ, రాష్ట్ర పీఏసీ సభ్యులు ఎస్.ఎమ్.డి. ఇస్మాయిల్




**అనంతపురం - సూర్య వాస్తవం :** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గతంలో కల్పించిన వన్ ప్లస్ వన్ గన్‌మెన్ భద్రతను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తొలగించడం అత్యంత దుర్మార్గం మరియు రాజకీయ కక్షసాధింపు చర్యగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర పీఏసీ సభ్యులు ఎస్.ఎమ్.డి. ఇస్మాయిల్ తీవ్రంగా ఖండించారు.

గతంలో పరిటాల సునీతకి టు ప్లస్ టు గన్‌మెన్ భద్రతను, ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్‌కి వన్ ప్లస్ వన్ గన్‌మెన్ భద్రతను అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిన సందర్భంలో, అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్ రెడ్డి ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష నాయకులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి సహకరించారు. రాప్తాడు నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రకాష్ రెడ్డి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేశారు. తన ఐదేళ్ల పదవీకాలంలో రాజకీయ ఘర్షణలు, ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహించకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగిన విషయం ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ తెలిసిందే. అలాంటి నాయకుడికి ప్రస్తుతం భద్రత తొలగించడం వెనుక రాజకీయ కక్షసాధింపే కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో ప్రకాష్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టున్నారు. ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న నాయకుడి గొంతును నొక్కివేయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం పోలీసు భద్రతను ఉప సంహరించుకున్నా, జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు, అభిమానులు అందరూ ప్రకాష్ రెడ్డి గారికి రక్షక కవచంలా అండగా నిలుస్తారు. ఆయన స్వేచ్ఛగా నియోజకవర్గంలో, జిల్లాలో పర్యటించి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తారు.

రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రకాష్ రెడ్డి గారు శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేశారు. తన ఐదేళ్ల పదవీకాలంలో రాజకీయ ముఠాలు, ఫ్యాక్షన్ రాజకీయం ప్రోత్సహించకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగిన విషయం ఉమ్మడి జిల్లా ప్రజలకు తెలిసిందే. అలాంటి నాయకుడికి ప్రస్తుతం భద్రత తొలగించడం దేనికి సంకేతమో ప్రభుత్వం ఆలోచిం చాలన్నరు. ఇటీవల కాలంలో ప్రకాష్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టున్నారు. ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న నాయకుడి గొంతును నొక్కివేయాలనే రాజకీయ కక్షసాధింపుతో ఈ చర్యలు తీసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ప్రభుత్వం పోలీసు భద్రతను ఉపసంహరించుకున్నా, జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు, అభిమానులు అందరూ ప్రకాష్ రెడ్డికి రక్షక కవచంలా అండగా నిలుస్తారు. ఆయన స్వేచ్ఛగా నియోజకవర్గంలో, జిల్లాలో పర్యటించి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం --- వెంటనే ప్రకాష్ రెడ్డి గారికి ఉన్న గన్‌మెన్ భద్రతను పునరుద్ధరించాలి. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, న్యాయస్థానాలను కూడా ఆశ్రయించి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు

# చెప్పకుండా బీమా... ఇప్పుడు బలవంతపు వసూళ్లు

- మా అనుమతి లేకుండా కట్టిన ప్రీమియం మేమెందుకు చెల్లించాలి?
- ఏపీజీబీ బ్యాంక్ తీరుపై రైతుల ఆగ్రహం

**వేముల -సూర్య వాస్తవం:** వేముల ఏపీజీబీ బ్యాంక్ అధికారుల వ్యవహారం రైతుల్లో తీవ్ర ఆందోళన ఆగ్రహానికి దారితీసింది. 2025-26 సంవత్సరానికి సంబంధించిన ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన ప్రీమియంను రైతుల అనుమతి లేకుండానే బ్యాంక్ అధికారులు చెల్లించి ఇప్పుడు ఆ మొత్తాన్ని రైతులపై బలవంతంగా మోపుతు న్నారని ఆరోపణలు వెలు_వెత్తు తున్నాయి. మాకు ఒక్క సమాచారం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు లోన్ రెన్యువల్ కోసం బ్యాంకుకు వెళ్తే గత ఏడాది బీమా డబ్బులు కట్టాలని అంటున్నారు. డబ్బులు కట్టకపోతే రుణం పునరుద్ధరించ మంటున్నారు. ఇది ఏ న్యాయం అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయం నష్టాల్లో ఉండగా పంటలు సరిగా రాక అప్పుల ఊబిలో ఉన్న రైతులపై అదనంగా ఎకరాకు రూ.2000 రూపాయలు పైగా ప్రీమియం భారం వేయడం అమానుషమని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం చెప్పిందని బ్యాంక్ అధికారులు మా అనుమతి లేకుండా డబ్బులు కట్టేస్తే రేపు ఇంకేం చేస్తారో అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం క్రాఫ్ ఇన్సూరెన్స్‌కు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల ద్వారా క్రాప్ బుకింగ్ చేసుకోవాలని నిబంధన ఉందని అలాంటప్పుడు బ్యాంక్ అధికారులు వాళ్ళ ఇష్టం వచ్చిన పంటకు రైతు అనుమతి లేకుండా ఏ విధంగా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బ్యాంక్ అధికారులను ప్రశ్నించగా, ప్రభుత్వం పత్రికల్లో ప్రకటించిందగా రైతులు చూసుకుని ఉండాలనీ సమాధానం ఇవ్వడం మరింత వివాదానికి దారితీసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి రైతు పత్రికలు చదువుతాడా? వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకులకు లేదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని ఇతర బ్యాంకుల్లో ఇలాంటి పరిస్థితి లేకపోవడంతో ఏపీజీబీ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుల అనుమతి లేకుండా బీమా ప్రీమియం చెల్లించడం తర్వాత రుణాల పేరుతో బలవంతపు వసూళ్లకు దిగడం చట్టబద్ధమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ ఉన్నతా ధికారులు, బ్యాంకింగ్ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించక పోతే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని రైతుఊ హెచ్చరి స్తున్నాయి. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ను విలేకరులు సంప్రదించగా నిర్లక్ష్యం సమాధానం చెప్పడం జరిగినది పెద్ద పెద్ద పత్రికలలో వేశారని రైతులు చూసుకోవాలి కదా అని మాట మాట్లాడడం జరిగింది.

## స్వచ్ఛ సర్వేక్షన్ -
## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

- పరిశుభ్రత ప్రక్రియ కార్యక్రమానికి (ఆపరేషన్ క్లీన్ స్వీపర్ )

శ్రీకారం చుట్టిన కమీషనర్ బి.జబ్బార్ మియా



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి అర్బన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్ష న్ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాల్లో భాగంగా మే 23,2026 నుం డి జూన్ 19,2026 వరకు 4వారాలు వివిధ దశల కార్యక్ర మాలుతో పట్టణంలో అన్ని ప్రాంతాలలో పూర్తి పరిశుభ్రత ప్రక్రియ కార్యక్రమా నికి (ఆపరేషన్ క్లీన్ స్వీపర్ ) శ్రీకారం చుట్టనున్నట్లు కమీషనర్ బి.జబ్బార్ మియా ప్రకటన ద్వారా తెలియజే శారు.మే-23 నుండి మే-29 వరకు మూత్ర విసర్జన, రోడ్డు ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాలు, మే-30 నుండి జూన్-5 వరకు మధ్య మోతాదు కాలువలు, పెద్ద కాలువల యందు పరిశు భ్రత కార్యక్రమాలు, జూబి-6 నుండి జూన్-12 వరకు నివాసపు, వ్యాపార సంస్థలు నుండి పూర్తి చెత్త సేకరణ కార్య క్రమాలు, జూన్-13నుం డి జూన్-19 వరకు చెత్త నిల్వ ప్రాం తాల నుండి పూర్తి చెత్త ఎత్తివేత కా ర్యక్రమాలు జరుగుటకు ప్రభుత్వం వారు అదేశించియున్నారని కమీష నర్ బి.జబ్బార్ మియా తెలియజే శారు.ఈ కార్యక్రమంలో మున్సిపా లిటీ యందు గల అన్ని ఎన్.జి.ఓ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## రియల్ టైం గవర్నెన్స్‌తో...
## సమర్థవంతమైన పరిపాలన

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** రియల్ టైం గవర్నెన్స్‌తో... రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనను మరింత సమర్ధ వంతంగా, ప్రజలకు చేరువగా మార్చే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి సీసీటీవీ అనలిటిక్స్, ప్రజా భద్రత పర్యవేక్షణ, డ్రోన్ల వినియోగం, స్టేట్ డేటా లేక్, డేటా ఆధారిత పాలన, మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), అవేర్ ప్లాట్‌ఫామ్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలు, ఏపీ డిజివెరిఫై, ఆర్టీజీఎస్ లెన్స్, కౌశలం, అధికారుల పనితీరు ట్రాకింగ్ వ్యవస్థ వంటి అంశాలపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించి పలు సూచనలు జారీ చేశారు. వీసి అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల్లో సాంకేతిక ఆధారిత పరిపాలనను బలోపేతం చేయడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అలాగే జిల్లా స్థాయిలో డేటా నాణ్యత, సమన్వయం, పారదర్శకతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాల విని యోగం ద్వారా పాలనను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రగతి ప్రస్థానంలో
## మరో సువర్ణాధ్యాయం

- యువతకు ఉపాధి అవకాశాలు
- రాయలసీమ పారిశ్రామికంగా అభివృద్ధి




**జమ్మలమడుగు - సూర్య వాస్తవం:** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎస్ఏఈఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్లను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కడప జిల్లా కూటమి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు అశేష పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, రాయలసీమ పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుంది. పెట్టుబడులకు, పారిశ్రా మిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు బెస్ట్ డెస్టినేషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవుడి భూములు అమ్మకంతో
## సంపద సృష్టించడమా..?

- రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న "సంపద సృష్టికర్త" చంద్రబాబు
- వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఎద్దేవా



**కమలాపురం-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో సంపద సృష్టించడం అంటే దేవుడి భూములను అమ్మకానికి పెట్టడమేనా అని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును తీవ్రంగా ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం కమలాపురంలో తనను కలిసిన విలేక రులతో ఆయన మాట్లాడుతూ, అనం తపురం జిల్లాలోని కమలాపురం నియోజ కవర్గ పరిధిలో ఉన్న పుష్పగిరి మఠానికి చెందిన భూముల విక్రయానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.తాను రాష్ట్రాన్ని అప్పులపాలు చేయనని, సంపద సృష్టించి ఆర్థికాభివృద్ధి సాధిస్తానని ప్రజలకు హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత దేవుడి భూములను అమ్మడం ద్వారా సంపద సృష్టించాలను కోవడం హాస్యాస్పదమని విమర్శించారు. చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ భూములను అమ్మి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాకు జమ చేస్తే కొంతమేరకు సంపద సృష్టించిన వారవుతారని వ్యాఖ్యా నించారు. తమ సొంత ఆస్తులను పక్కనపెట్టి దేవుడి ఆస్తులను అమ్మి గొప్పలు చెప్పుకోవడం 16 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం ఉన్న చంద్రబాబుకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. తాను గొప్ప ఆర్థిక మేధావినని, తన విజన్ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చివరకు దేవుడి భూములను కూడా విక్రయించే స్థాయికి దిగజారడం దురదృష్టకరమన్నారు. అధికారం ఉందని అహంకారంగా ప్రవర్తిస్తూ దేవుడికి ద్రోహం చేస్తే కూటమి పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పుష్పగిరి మఠానికి చెందిన భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, వాటి అమ్మకానికి ఉత్తర్వులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి దేవుడి భూముల అమ్మకానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి దేవాలయ ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు.

## మట్కా బీటర్, గంజాయి విక్రేత అరెస్టు

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి అనంతపురం జిల్లా ఎస్పిపి జగదీష్ ఆదేశాల మేరకు,గుంతక ల్లు ఎస్డీపీవో ఏ.శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు,గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఎం.రామారావు, వారి సిబ్బంది, గుత్తి రెవెన్యూ అ ధికారులతో పాటు ఈ దినం 22.0 5.2026వ తేదీ మధ్యాహ్నం03:30 గంటలకు గుత్తి గాంధీ సర్కిల్,ఫుట్ బాల్ గ్రౌండ్ నందు ముద్దాయి తపి ల రఘును పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద నుండి మొత్తం మట్కా డబ్బులు 1,10,000 రూపాయలు, 13 మట్కా చీటీలు,1 బాల్ పెన్ను, మొత్తం 50 గ్రాముల బరువు గల గంజాయిని స్వాధీనంలోకి తీసుకో వడమైనది.ఈ కేసులో మరో ఇద్దరు వ్యక్తులు అరెస్టు కావలసి వున్నది.అ రెస్టు కాబడిన ముద్దాయి తపిల రఘు, వయస్సు 32 సం.లు తండ్రి లేట్ తపిల ఆంజినేయులు, కులం మా దిగ,డి.నె 7/28 1,హరిజన కాలిని, గుత్తి పట్టణం,కేసు నేపథ్యంప్రజలకు డబ్బులు ఆశగా చూపుతూ మట్కా ఆడుతూ, గంజాయి అ మ్ముకుంటూ వుండగా వారిలో కొం తమందిని గతంలో పట్టుకొని అరె స్టు చేయగా అప్పటి నుండి తప్పిం చుకొని తిరుగుతున్న ముద్దాయిల గురించి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు గుత్తి పోలీస్ స్టే షన్, ఇన్‌స్పెక్టర్, ఎం.రామారావు, వారి సిబ్బంది గుత్తి రెవెన్యూ అధికారులతో కలిసి అరెస్టు చేశారు.




# మంత్రి నారా లోకేష్ దృష్టికి ప్రజా సమస్యలు

**- సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, గుడి అభివృద్ధికి నిధులు కోరిన వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి**




**వేంపల్లె - సూర్య వాస్తవం:** కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాత్రి ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌ను దేశం వెంకటసుబ్బారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల పరిధికి సంబంధించిన ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. అలాగే గిడ్డంగివారిపల్లె గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రామానికి రహదారుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డిలు పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ చేసుకోవాలి

**-సీఐ నర్సింహులు**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు అందరూ శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని సిఐ నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ జరగకుండా ముస్లిం మైనార్టీ పెద్దలు సహకరించాలని కోరారు. సామరస్య పూర్వకంగా పండుగను జరుపుకొనేలాగ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ తాయార్ హుస్సేన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# వైసీపీని బెదిరించడం ఎవరి తరం కాదు

**-అధికార ప్రతినిధి సర్వోత్తమ రెడ్డి ధ్వజం**



**పులివెందుల - సూర్య వాస్తవం:** కడప జిల్లా పర్యటనలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సర్వోత్తమ రెడ్డి తీవ్రంగా ఖండించారు. జగన్ మోహన్ రెడ్డిని గానీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులను గానీ బెదిరించడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ... గతంలో కేంద్రంలో సర్వాధి కారాలు చలాయించిన సోనియా గాంధీని సైతం లెక్కచేయకుండా,ఒంటరిగా పోరాడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డి దని గుర్తుచేశారు. నాడు జగన్ వెంట నిలిచిన 18 మంది ఎమ్మెల్యేలు ఉపఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచారని,ఆనాడు భయపడని వారు నేడు ఎవరికో భయపడతారా అని ప్రశ్నించారు. మంత్రిగా పనిచేసిన లోకేష్‌ను గతంలో మంగళగిరిలో ఒక సామాన్య వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఓడించాడని ఎద్దేవా చేశారు.ఈరోజు మూడు పార్టీలు (కూటమి) కలిసి వచ్చి, ముఖ్యమంత్రి మద్దతుతో గెలిచావే తప్ప,నీకు ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా ఉందా?అని లోకేష్‌కు సవాల్ విసిరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గానికి,కులానికి లబ్ధి చేకూరిందని ఆయన పేర్కొన్నారు.కాపు నేస్తం,ఈబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లో నేరుగా రూ 15,000 జమ చేసి ఆదుకున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎక్కడా అవినీతి లేకుండా అమ్మఒడి, విద్యా దీవెన,వసతి దీవెన వంటి పథకాల ద్వారా రూ 5,000 నుండి రూ 15,000 వరకు నేరుగా అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిది. సంక్షేమ పథకాలను దేశంలోనే అత్యంత పారదర్శకంగా అమలు చేసి చూపించామని, కూటమి ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని ఆరోపించారు.?లోకేష్ కడపకు వచ్చి ఇక్కడి నేతలను,కార్యకర్తలను హెచ్చరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దేనికైనా సిద్ధంగా ఉన్నారని,రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల ముందు ఎండగడతామని చెప్పారు. నీకు నిజంగా దమ్ముంటే, ప్రజల్లో నీపై నమ్మకం ఉంటే రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలవాలని వైఎస్సార్‌సీపీ తరపున సవాల్ విసురుతున్నాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని,జగన్ మోహన్ రెడ్డిని ప్రజా క్షేత్రంలో ఎదుర్కోవడం సాధ్యం కాదని సర్వోత్తమ రెడ్డి స్పష్టం చేశారు.

# అమ్మ ఒడిని మరిపిస్తున్న బాలసదనం

- బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి, వెంకట పద్మలత
- అనాధ పిల్లల క్రమశిక్షణ, చదువులో వారి చురుకుదనం, వారిలోని నైపుణ్యం చూస్తే ముచ్చటేస్తోంది
- అనాధ పిల్లలు ఎక్కడున్నా గుర్తించి.. వారికి మంచి భవిష్యత్తు ఇవ్వండి
- బాలల హక్కులను కాపాడటమే అందరి లక్ష్యం కావాలని పిలుపు
- సూపరింటెండెంట్ రఫీమున్నీసా, సిబ్బందిని అభినందించిన కమీషన్ సభ్యులు





**అనంతపురం - సూర్య వాస్తవం :** పచ్చని చెట్లు.. సువిశాలమైన గదులు.. చక్కటి వాతావరణం.. ఇవన్నీ చూస్తుంటే ఇది బాల సదనమా లేక అమ్మ ఒడినా అనిపిస్తోంది. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న ఆడపిల్లల క్రమ శిక్షణ.. చదువులో వారి చురుకు దనం.. వారిలోని నైపుణ్యం.. పెద్దాయ్యాక తామేం కావాలనుకుంటున్నది.. భవిష్యత్ లక్ష్యం ఏమిటనే విషయాల గురించి పిల్లలు చెప్పిన మాటలు మా హృదయాలను తాకాయి. వారి మాటలు మమ్మల్ని ఆలోచనలో పడేశాయి. అమ్మా, నాన్న లేని అనాధలం అనే విషయాన్ని మరచిపోయి.. ఇంతటి చక్కటి వాతావరణంలో ఆ పిల్లలు తమ భవిష్యత్ ను అందంగా తీర్చిదిద్దుకుంటున్న తీరు చూస్తే ముచ్చటేస్తోందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి, వెంకట పద్మలత అన్నారు. అందుకు కృషి చేస్తున్న బాలసదనం సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా, సిబ్బందిని వారు అభినందించారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మితో కలసి అనంతపురం బుడ్డప్పనగర్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనాన్ని శుక్రవారం వారు సందర్శించారు. వారి వెంట ఐసీడీఎస్ పీడీ శశికళ, డీఎంసీ శ్రీదేవి, అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల డీసీపీఓలు మంజునాథ్, మహేశ్, సీడబ్ల్యూసీ సభ్యులు కామేశ్వరి, ఓబుళపతి ఉన్నారు. ముందుగా బాలసదనం సందర్శించారు. వారికి బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న అమ్మాయిలు తమ స్వయంగా రూపొందించిన రంగుల కాగితాల బొకె అందించి స్వాగతం పలికారు. 'ఇంత అందంగా ఉంది. ఎవరు తయారు చేశారని? ప్రశ్నించిన సభ్యులకు... తామే తయారు చేశామని బాలికలు బదులివ్వడంతో వారిని శభాష్.. ఇంత అందంగా ఎలా తయారు చేయగలిగారంటూ మెచ్చు కున్నారు. ఆ తరువాత హాల్ లో విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఎవరెవరు ఏం చదువుతు న్నారు. భవిష్యత్‌లో మీరేం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. వారిచ్చిన సమాధానాలు విని అతిథులు ఆశ్చర్య పోయారు. అమ్మానాన్న లేరనే దిగులు లేకుండా.. ఇప్పటి నుంచి ఇదే క్రమశిక్షణ, పట్టుదలతో చదవండి. భవిష్యత్లో మీరు మంచి స్థాయికి ఎదుగుతారని దీవించారు. ఆ తరువాత వారిలోని ప్రతిభా పాటవాలను తెలుసుకునే క్రమంలో పాటలు ఎవరు బాగా పాడగలరు ? డ్యాన్స్ ఎవరు బాగా చేస్తారని అడిగి మరీ పాటలు పాడించుకొని, డ్యాన్స్ చేయించి ఆనందం వ్యక్తం చేశారు. మీలో ఇన్ని రకాల నైపుణ్యాలు దాగి ఉన్నాయని కితాబునిచ్చారు. మీలాంటి అమ్మానాన్న లేని పిల్లలకు బంగారు భవిష్యత్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆశయమని చెబుతూ.. అందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత కార్యాలయం, రికార్డులు, వంట గది, లైబ్రరీ, డైనింగ్ హాల్ చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఇంత అందంగా, పరిశుభ్రంగా ఉంచడం చూస్తే మనస్సుకు హాయినిస్తోందన్నారు. అనంతరం శిశుగృహను సందర్శించారు. అక్కడ ఎంత మంది పిల్లలు ఉన్నారు, వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, రెగ్యులర్ గా పీడియాట్రిక్ వైద్యుల పర్యవేక్షణ ఉందా లేదా అని ఆరా తీశారు. గతంలో ఇక్కడ జరిగిన పరిణామాల నేపథ్యంలో జాగ్రత్తగా వ్యవహరించాలని శిశుగృహ మేనేజర్ భాగ్యమ్మ, సిబ్బందికి సూచించారు. బాలసదనం అకౌంటెంట్ ఫాతిమా, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కృష్ణమాచారి, ఐసీ వెంకటేశ్వరి, ఎన్ఐసీ చంద్రకళ, కౌన్సెలర్ వెంకట్, సూపర్వైజర్ నవీన్, చైల్డెన్ కౌన్సెలర్ సురేశ్, కేస్ వర్కర్లు నిర్మల, సుహాసిని, ఇర్ఫాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యశాల పునఃప్రారంభంతో ఉపయోగం లేదు ఎమ్మెల్యేగారు

**- ప్రజల రైల్వే గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారంగా యుద్ధ ప్రాతిపదికన అండర్‌వే బ్రిడ్జి పనులు ప్రారంభించండి**

**- సీపీయం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ డిమాండ్**




**డోన్ - సూర్య వాస్తవం :** ప్రభుత్వ వైద్యశాల పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న ఎమ్మెల్యే వాహనం పట్టణంలోని రెండు రైల్వే గేట్లు మూసి వేయడంతో దాదాపు అరగంటకు పైగా నిలిచి పోయిందని, అప్పుడైనా ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎమ్మెల్యేకి అర్థమై ఉంటాయని ఆయన అన్నారు.డోన్ పట్టణ ప్రజలు, అలాగే పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలు రైల్వే గేట్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం డోన్‌లోని సీపీయం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైల్వే గేట్లు మూసివేసిన సమయంలో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వ వైద్యశాల పనిచేసిన సమయంలో ప్రమాదాలకు గురైన వారిని తీసుకువచ్చే అంబులెన్స్‌లు కూడా రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకుని అనేక మంది రోగులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణానికి మొట్ట మొదటిగా ఏర్పడిన పాతపేట కాలనీ ప్రజలు రైల్వే గేట్ల సమస్యతో వ్యాపారాలు మూసివేసుకునే పరిస్థితి ఏర్పడిందని, కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పట్టణంలో ఎవరైనా మరణిస్తే మృతదేహాలను స్మశాన వాటికలకు తరలించడం కూడా ప్రజలకు నరకయాతనగా మారిందన్నారు. రెండు రైల్వే గేట్ల మధ్య హిందూ శ్మశానవాటిక, ఊరి చివర క్రిస్టియన్ మరియు ముస్లిం శ్మశానవాటికలు ఉండటంతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగా గత ప్రభుత్వంలో రోడ్ అండర్ బ్రిడ్జి (రాూ) నిర్మాణానికి ఆమోదం లభించిందని గుర్తు చేశారు.రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణ వివరాలు:ఎల్‌సీ నెం : 150/165 స్థానంలో అంచనా వ్యయం : 12.00 కోట్లు 01-07-2023. వ్యయ భాగస్వామ్య పద్ధతిలో (కాస్ట్ షేర్ బేసిస్)ఆర్ ఒ బి శాఖ -- దక్షిణ మధ్య రైల్వే ( ఎస్ ఆర్ ఎస్ ) సంయుక్త ఆధ్వర్యంలో మంజూరు ప్రజల డబ్బులతో మంజూరైన ఈ అండర్‌వే బ్రిడ్జి పనులను కేవలం రాజకీయ కారణాలతో నిలిపివేయడం దారుణమని ఆయన విమ ర్శించారు. ఏ ప్రభుత్వంలో మంజూరైన ప్రాజెక్ట్ అయినా ప్రజల ప్రయోజనాల కోస మేనని, రాజకీయాలను పక్కనపెట్టి పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని కోరారు.కూటమి ఎమ్మెల్యేగా గెలిపించిన పట్టణ ప్రజలకు రైల్వే గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఎమ్మెల్యే గారిపై ఉందని తెలిపారు. కేవలం వైద్యశాల పునఃప్రారంభంతో సమస్యలు తీరవని, ప్రజల రాకపోకలకు శాశ్వత పరిష్కారం అవసరమని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇప్పటికే నిధులు మంజూరైన అండర్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని సీపీయం పార్టీ డిమాండ్ చేసింది. పట్టణ ప్రజల రైల్వే గేట్ల సమస్యను పరిష్కరించకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమస్య పరిష్కారం కోసం సీపీయం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చిన్న రహిమాన్, షేమిమ్ బేగం, సిరినా పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రెండు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు పనిలోకి వచ్చిన వెంటనే పేస్ యాప్ పని ముగించుకొని ఇంటికి వెళ్ళేటప్పుడు ఫేస్ యాప్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కస్తూరి రాజు గారి పల్లిలో జరుగుతున్న ఉపాధి పనులు వద్దకు వెళ్లి కూలీల సమస్యలపై ఆరా తీశారు.

కూలీలకు ఎండలు మండుతున్న టెంటు వెయ్యడం ప్రథమ చికిత్స బాక్స్ అందుబాటులో లేకపోవడం త్రాగునీరు నీడలేక ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ పేదలకు సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని పనులు ముగిసిన తర్వాత సోషల్ ఆడిట్ లో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సరైన పద్ధతిలో సోషల్ ఆడిట్ నిర్వహించలేదని ఉపాధి సిబ్బందితో కుమ్మక్కయి సోషల్ ఆడిట్ నీరు కారుస్తున్నారని ఆయన అన్నారు. ఈసారి జరగబోయే సోషల్ ఆడిట్‌లో అన్ని సక్రమంగా ఆడిట్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు.

# లీగ్ చిన్నదైనా.. ఛాన్స్ పెద్దదే!

చిత్ర పరిశ్రమలో కాంబినేషన్లు అనేవి ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా సీనియర్ స్టార్ హీరోల సరసన నటించే కథానాయికల ఎంపిక విషయంలో దర్శకులు సరికొత్త ప్రయోగాలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న -ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47- చిత్రంలో హీరోయిన్ల ఎంపిక అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ సినిమాలో సీనియర్ స్టార్ వెంకీకి జోడీగా -కేజీఎఫ్- ఫేమ్ శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయడం, తాజాగా తాజాగా గ్లామరస్ బ్యూటీ నివేదా పేతురాజ్‌ను మరో నాయికగా తీసుకుంటున్నారు? అనేది హాట్ టాపిక్‌గా మారింది. బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్లు కొట్టిన రికార్డు ఉన్నా? శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌లో ఇంకా స్టార్ లీగ్‌లోకి పూర్తి స్థాయిలో చేరలేదు. అలాగే నివేదా పేతురాజ్ కూడా వరుసగా మంచి సినిమాలు చేస్తున్నా? టాప్ లీగ్ స్టార్





హీరోయిన్‌గా స్థిరపడటానికి భారీ కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. ఇలాంటి తరుణంలో స్టార్ హీరోయిన్ల రేసులో ఉన్న ఇద్దరు భామలకు కాకుండా వీరిద్దరికీ సీనియర్ స్టార్ - క్రేజీ దర్శకుడి ప్రాజెక్ట్‌లో చోటు దక్కడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇద్దరు భామలు ఇప్పటివరకు స్టార్ లీగ్‌లో పూర్తి స్థాయిలో అడుగు పెట్టకపోయినా? విక్టరీ వెంకటేష్ లాంటి సీనియర్ స్టార్‌తో స్క్రీన్ స్పేస్ పంచుకునే అవకాశం రావడం పెద్ద విషయమనే చెప్పాలి. వెంకటేష్ సినిమా అంటే ఒక వర్గానికి మాత్రమే కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. అలాంటి పెద్ద కాన్వాస్ ఉన్న సినిమాలో ప్రధాన నాయికలుగా కనిపించే అవకాశం రావడం తో ఇద్దరి కెరీర్‌కు మైల్‌స్టోన్‌గా నిలిచిపోనుంది. ఆ రకంగా చూస్తే ఈ భామలిద్దరూ చాలా లక్కీ. సాధారణంగా సీనియర్ హీరోల సినిమాల్లో కథానాయికల పాత్రల ప్రాధాన్యత, వారి కెమిస్ట్రీపై ప్రేక్షకులు ప్రత్యేక నిఘా ఉంచుతారు. వెంకటేష్ సరసన వీళ్లిద్దరు ఎలా? సెట్ అవుతారు అనే సందేహాలు కొందరిలో ఉన్నా? దర్శకుడి విజన్ , మేకింగ్ శైలిపై పరిశ్రమకు పూర్తి నమ్మకం ఉంది. నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు, కథను మలుపు తిప్పే బలమైన క్యారెక్టరైజేషన్లు ఉండటంతో ప్రాజెక్ట్ లోకి తీసుకున్నట్లు సమా చారం. ఈ క్రేజీ ఛాన్స్ ఇద్దరికీ తమ నటనలోని సరికొత్త కోణాన్ని ఆవిష్కరించడానికి అద్భుతమైన వేదిక కానుంది. ఈ సినిమా గనుక ఆశించిన విజయాన్ని సాధిస్తే శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్‌ల మార్కెట్ వాల్యూ మరింత పెరుగుతుంది. మిగిలిని సీనియర్ హీరోలకు మంచి ఆప్షన్ అవుతారు.

# స్పెషల్ మాస్ సాంగ్ 'హల్లల్ల ల్లో'



రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, శుక్రవారం చిత్ర బృందం మూడవ సింగిల్ 'హల్లల్ల ల్లో' ప్రోమోను విడుదల చేసింది. ఈ పాటలో రామ్ చరణ్ తన రగ్డ్, స్టైలిష్ లుక్‌లో అదిరిపోయే స్టెప్పులతో ఆకట్టుకుంటున్నారు. ఆయనతో పాటు శ్రుతి హాసన్, జాన్వీ కపూర్ కూడా అలరించారు. శ్రుతి హాసన్ తన బోల్డ్ అటిట్యూడ్‌తో, జాన్వీ కపూర్ తన గ్రేస్‌ఫుల్ ఎనర్జీతో పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముగ్గురి స్క్రీన్ ప్రెజెన్స్ కలిసి ఈ పాటను మరింత గ్రాండ్‌గా మార్చింది. పూర్తి పాటను నేడు (శనివారం) భోపాల్‌లో జరగనున్న భారీ మ్యూజికల్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ వేడుకలో ఏఆర్ రెహమాన్, ఆయన బృందం ఈ పాటను ప్రత్యక్షంగా ప్రదర్శించనుండటంతో అభిమానుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. జూన్ 4న ఈ సినిమా విడుదల కానుండగా, జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు.

## 29న మరీచిక విడుదల



డైరెక్టర్ సతీష్ కాసెట్టి తన కొత్త థ్రిల్లర్ మూవీ 'మరీచిక'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. రెజీనా కసాండ్రా, అనుపమ పరమేశ్వరన్, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 29న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, మేఘా చిలక నిర్మిస్తున్నారు. కార్తీక్, శ్వేతా మోహన్ ఆలపించిన పాటను ఇటీవల చిత్ర యూనిట్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. లక్ష్మీ భూపాల సాహిత్యాన్ని అందించారు. ఇళయరాజా సంగీతం అందించారు. ఈ పాటలో ముగ్గురు మధ్య ఉన్న స్నేహం, ప్రేమ, భావోద్వేగ క్షణాలను ఎంతో అందంగా చూపించినట్టు చిత్ర యూనిట్ తెలిపింది.



# ఆర్సీబీపై సన్‌రైజర్స్ ఘనవిజయం..
# అయినా తప్పని ఎలిమినేటర్!

## ఆర్సీబీపై 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు
## తొలుత బ్యాటింగ్ చేసి 255 పరుగుల భారీ స్కోరు చేసిన హైదరాబాద్

ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, క్లాసెన్ అర్ధ సెంచరీలు గెలిచినప్పటికీ మూడో స్థానంతో సరిపెట్టుకున్న రైజర్స్ ఈ నెల 27న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్న సన్‌రైజర్స్ ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 55 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. అయితే, ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకోవాలన్న సన్‌రైజర్స్ ఆశ నెరవేరలేదు. సమీకరణాల కారణంగా మూడో స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.




ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించారు. ఇషాన్ కిషన్ (46 బంతుల్లో 79), అభిషేక్ శర్మ (22 బంతుల్లో 56), హెన్రిచ్ క్లాసెన్ (24 బంతుల్లో 51) అర్ధ సెంచరీలతో చెలరేగారు. చివరిలో నితీశ్ కుమార్ రెడ్డి (12 బంతుల్లో 29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్ (19 బంతుల్లో 44; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుతమైన ఆరంభాన్నిచ్చాడు. ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 4.3 ఓవర్లకే జట్టు స్కోరును 60 పరుగులకు చేర్చాడు. అయితే, ఇషాన్ మలింగ బౌలింగ్‌లో అతను ఔటవ్వడంతో ఆర్సీబీ పరుగుల వేగానికి కళ్లెం పడింది. ఆ తర్వాత కొద్దిసేపటికే విరాట్ కోహ్లీ (15), దేవదత్ పడిక్కల్ (21) కూడా పెవిలియన్ చేరడంతో బెంగళూరు కష్టాల్లో పడింది.

ఈ దశలో కెప్టెన్ రజత్ పటీదార్ (39 బంతుల్లో 56; 6 ఫోర్లు, 1 సిక్సర్) ఒంటరి పోరాటం చేశాడు. కృనాల్ పాండ్యతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా, అవసరమైన రన్‌రేట్ భారీగా పెరిగిపోవడంతో ఒత్తిడి పెరిగింది. పటీదార్ అర్ధశతకం పూర్తి చేసుకున్న తర్వాత ఔటయ్యాడు. చివరిలో కృనాల్ పాండ్య (41 నాటౌట్), టిమ్ డేవిడ్ (15 నాటౌట్) ప్రయత్నించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సన్‌రైజర్స్ బౌలర్లలో మలింగ రెండు వికెట్లతో రాణించగా, సాకిబ్ హుస్సేన్, ట్రావిస్ హెడ్ చెరో వికెట్ పడగొట్టారు.

ఈ విజయంతో సన్‌రైజర్స్ 14 మ్యాచ్‌లలో 9 విజయాలతో లీగ్ దశను ముగించింది. అయితే, మూడో స్థానంలో నిలవడంతో ఈ నెల 27న ముల్లన్ పూర్ లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గెలిస్తే ఫైనల్ బెర్త్ కోసం క్వాలిఫయర్ 2లో తలపడుతుంది. అటు, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ కూడా 14 మ్యాచ్ లలో 9 విజయాలు నమోదు చేశాయి. అయితే, మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్సీబీ తొలి స్థానంలో, గుజరాత్ రెండో స్థానంలో ఉన్నాయి. మూడు బెర్తులు స్టాండింగ్స్ తో సహా ఖరారైన నేపథ్యంలో, నాలుగో బెర్తు కోసం రాజస్థాన్, పంజాబ్, కోల్ కతా, ఢిల్లీ జట్ల మధ్య పోటీ నెలకొంది.

అటు, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ కూడా 14 మ్యాచ్ లలో 9 విజయాలు నమోదు చేశాయి. అయితే, మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్సీబీ తొలి స్థానంలో, గుజరాత్ రెండో స్థానంలో ఉన్నాయి. సన్ రైజర్స్ మూడో స్థానానికి పరిమితమైంది. ఈ మూడు జట్లు 18 పాయింట్లతో ఉన్నాయి. మూడు బెర్తులు స్టాండింగ్స్ తో సహా ఖరారైన నేపథ్యంలో, నాలుగో బెర్తు కోసం రాజస్థాన్, పంజాబ్, కోల్ కతా, ఢిల్లీ జట్ల మధ్య పోటీ నెలకొంది. నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో సన్ రైజర్స్ ఎలిమినేటర్ మ్యాచ్ లో తలపడనుంది.



## ఐపిఎల్ కు విజయ్ శంకర్ గుడ్ బై

చెన్నై: టీమిండియా క్రికెటర్ విజయ్ శంకర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్)తో పాటు దేశవాళీ క్రికెట్‌కు గుడ్ బై చెబుతున్నట్టు ప్రకటించాడు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించాడు. 'ఐపిఎల్‌తో పాటు దేశవాళీ క్రికెట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నా... కొత్త అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు, మరింత క్రికెట్ ఆడేందుకు ఈ రెండింటికి రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా.. బిసిసిఐ, సహకరించిన ప్రతి ఒక్క ఆటగానికి ధన్యవాదాలు. ఎన్నో విషయాలు నేర్చుకోవడం, లెక్కలేనన్ని జ్ఞాపకాలు పోగేసుకోడవడంతో పాటు దేశం తరఫున ఆడడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నా. 2019 వన్డే ప్రపంచకప్‌లో చివరి ఓవర్ వేసి తొలి బంతికే వికెట్ తీయడం జీవితాంతం గుర్తు పెట్టుకుంటా. నా కెరీర్లలో నేను విద్వేషాన్ని, ప్రతికూల పరిస్థితులను చవిచూశాను. అయితే.. వాటిని నేను పట్టించుకోకుండా ముందుకు సాగాను. నేను అలా చేయగలిగినప్పుడు ఎవరికైనా సాధ్యమే. పాజిటివ్‌గా ఆలోచించండి. బాగా కష్టపడండి. క్రికెట్టే నా జీవితం' అని భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టాడు.

### 2013లో అరంగేట్రం

తమిళనాడుకు చెందిన విజయ్ 2012లో రాష్ట్ర జట్టు తరఫున అరంగేట్రం చేశాడు. పదమూడేళ్లు సొంత జట్టుకు ఆడిన విజయ్ శంకర్.. 2025-26 సీజన్‌లో త్రిపురకు మారాడు. 2013లో చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడిగా ఐపీఎల్ అరంగేట్రం చేసి 2017లో సన్‌రైజర్స్‌కు.. 2018లో ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీతో.. ఆపై మూడేళ్లు మళ్లీ సన్‌రైజర్స్ తరఫున బరిలోకి దిగాడు. 2022లో గుజరాత్ టైటాన్స్ అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలవడంలో విజయ్ కీలక పాత్ర పోషించాడు. టీమిండియా ఆటగాడిగా 2018-19 మధ్య కాలంలో 12 వన్డేలు, తొమ్మిది టీ20లు ఆడాడంతే. 2025లో చెన్నై గూటికి చేరిన విజయ్‌ను 2026 ఐపిఎల్ మినీ వేలంలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు.

## స్త్రీ శక్తి, మహిళా సాధికారత పట్ల

# టిడిపికి చిత్తశుద్ధి లేదు

- మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** స్త్రీ శక్తి థీమ్ తో మహానాడు నిర్వహించాలని టిడిపి నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత పట్ల టిడిపికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని,మహిళల పట్ల టిడిపి కపట ప్రేమ పలకపోస్తుందని అన్నారు. మహిళా సాధి కారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డ నిధి పథకం కూటమి సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీ. 19 - 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. 23 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఆ హామీ అమలు చేయలేదు. ఇది ఆడబిడ్డలను నమ్మించి మోసగించడమే అవుతుంది. చిత్తశుద్ధి ఉంటే కనీసం మహానాడు లోపలనైనా, మహానాడు సందర్భంగా నైనా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాల పథకం అమలు అయ్యేది . వడ్డీ భారం లేని కారణంగా మహిళలు మహారాణులుగా జీవించేవారు. జగన్ పాలనలో ఈ పథకాన్ని మూడు లక్షల రూపాయలకు కుదించారు. వైకాపా ప్రభుత్వ చివరి సంవత్సర కాలంలో అది కూడా అమలు కాలేదు. తాము అధికారంలోకి వస్తే డాక్రా సంఘాలకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి.కానీ 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయలేదు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో కూడా అమలు చేయలేదు.

డ్వాక్రా సంఘాల మహిళలు వడ్డీ భారంతో ఆర్థికంగా చితికి పోతున్నారు. గ్రామీణ బ్యాంకులో13 శాతం వడ్డీ, మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీ. వడ్డీలు చెల్లించలేక డాక్రా మహిళలు రుణగ్రస్తుల వుతున్నారు . స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ పథకాన్ని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో బాలికల బంగారు భవిష్యత్తు కోసం బంగారు తల్లి పథకాన్ని అమలు చేయడం జరిగింది . ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేయడం లేదు. టిడిపికి స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పాలనలో అమ్మహస్తం పథకం కింద తొమ్మిది రకాల సరుకులను సబ్సిడీ మీద ప్రతి కుటుంబానికి నెలనెలా అందించేది. ఈ పథకాన్ని టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కూడా మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంది. సరోజినీ నాయుడు, అనీ బీసెంట్, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ఏఐసిసి అధ్యక్షులుగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, మీరా కుమార్ లోక్సభ స్పీకర్గా సేవలందించారు.కాంగ్రెస్ పార్టీ తరపున ఎంతో మంది మహిళలు, గవర్నర్లుగా ముఖ్య మంత్రులుగా పని చేశారు. 1993లోనే 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రభుత్వాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిం చింది, లక్షలాదిమంది మహిళలు కార్పొరేషన్ మేయర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా, మండల పరిషత్ అధ్యక్షురాలుగా సర్పం చులుగా ఎన్నికయ్యారన్నారు. గ్రామీణ మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం 1982 - 83 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా డ్వాక్రా పథకాన్ని ప్రారంభించింది. పావుల వడ్డీ, సున్నా వడ్డీ పథకాలను అమలు చేసింది. విద్యా ఉద్యోగాలలో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది. అమ్మ హస్తం, బంగారు తల్లి పథకాలను అమలు చేసింది అని తులసి రెడ్డి వివరించారు.

# తెలుగు సాహిత్యంలో యమున రాణికి డాక్టరేట్


- మల్లాది వెంకటకృష్ణమూర్తి



**అనంతపురం- సూర్య వాస్తవం:** శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థ తెలుగు సాహిత్య విభాగంలో పరిశోధన నిర్వహించిన జి.యమున రాణికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం వెల్లడించారు. 'మల్లాది వెంకటకృష్ణమూర్తి తొలి దశకం సాంఘిక నవలలు -- పాత్ర చిత్రణ' అనే అంశంపై ఆచార్య మాడిగుల ప్రపుల్ల పర్యవేక్షణలో, డాక్టర్ మల్లా పెంచల ప్రసాద్ సహకారంతో ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించింది. మల్లాది వెంకటకృష్ణమూర్తి రచనలలో మధ్యతరగతి జీవనం, కుటుంబ సంబంధాలు, మహిళా పాత్రల భావ ప్రపంచం, సామాజిక మార్పుల ప్రతిబింబం వంటి అంశాలను యమున రాణి తన పరిశోధనలో విశ్లేషించారు. పాత్రల నిర్మాణం, కథన శైలి, సామాజిక స్పృహను శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసినట్లు అధ్యాపకులు తెలిపారు. డాక్టర్ జి. యమున రాణి గత ఏడు సంవత్సరాలుగా శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థలో సహాయ ఆచార్యురాలిగా సేవలంది స్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు సమర్పించడంతో పాటు కవితలు, వ్యాసాలు, పుస్తకాలు రచించారు. సాహిత్య, సామాజిక రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు. ఈ నెల 15న వైవా పరీక్ష నిర్వహించగా, 16న విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు జి.యమున రాణికి అభినందనలు

# గడికోట గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం

- పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన ప్రయోజనం సున్నా..
- అర్జీదారునికి తెలియకుండానే ఎండార్స్‌మెంట్ ఇవ్వకుండానే ఫైల్ క్లోజ్ చేశారంటూ మండిపడ్డ జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి
- తమకు ఎండార్స్‌మెంట్ ఇవ్వాలంటూ జిల్లా అధికారిని కోరిన అర్జీదారుడు కార్తీక్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అంటున్న గ్రామ ప్రజలు




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** కడప జిల్లా వీరబల్లి మండలం లోని గడికోట గ్రామ పంచాయతీ పరిధిలో నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ ఆ గ్రామానికి చెందిన అర్జీదారుడు కార్తీక్ రెడ్డి మార్చి 23. 2026న కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి అర్జీదారునికి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ కానీ ఎవరు కూడా అధికారులు పిలిపించకుండా అతనికి తెలియకుండానే నిధులు దుర్వినియోగానికి సంబం ధించిన ఎండార్స్మెంట్ ను అతనికి ఇవ్వకుండానే అతనితో సంప్రదించకుండానే ఎలాంటి సమాచారం అతనికి తెలియకుండా అర్జిని క్లోజ్ చేస్తూ ఉన్నతాధికారులకు పంపడంతో అర్జీదారని విచారించిన జిల్లా అధికారులు వెంటనే జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారికి జయం తెలవడంతో ఆయన మండిపడుతూ వెంటనే అర్జీదారునికి తిరుగు డాక్యుమెంటును పంపడం జరిగిందని అర్జీ దారుడు కార్తీక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అర్జీదారుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ పదవి కాలం అనంతరము లక్షలాది రూపాయలు నిధులను ఎలాంటి పనులు చేయకుండానే దుర్వినియోగం చేశా రంటూ జిల్లా కలెక్టర్కు విన్నవించినట్లు పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అంటూ అతనితో పాటు గ్రామపంచాయతీ ప్రజలు కూడా తెలుపుతున్నారు.

## రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈ కేవైసీ తప్పకుండా చేయించాలని తహసిల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకు వెల్లి రేషన్ ఇవ్వాల న్నారు. అలాగే సకాలంలో డీడీలు చెల్లించి 1 నుంచి 15 తేదీ వరకు లబ్ధిదారునికి నిత్యవసర వస్తువులను అందించాలన్నారు. ఏదైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రెడ్డయ్య ఆర్ఐ రాజేష్ రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలలో మహిళలు, చిన్న పిల్లల భద్రతపై అవగాహన



**పెద్దవడగూరు - సూర్య వాస్తవం :**మండల పరిధిలోని భీమునిపల్లి, రావలుడికి గ్రామాలలో ఎస్సై ఆంజనేయులు పర్యటించి, ఉపాధి హామీ పనుల ప్రదేశాలను పరిశీలించడం చాలా బాధ్యతాయుతమైన మరియు అభినందించదగ్గ విషయం. ఈ పర్యటనలో భాగంగా మహిళా కూలీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశం, మరియు వారు పంచుకున్న ఉపాధి హామీ పనులకు వచ్చే మహిళా కూలీలు తమ వెంట తీసుకువచ్చే చిన్న పిల్లల రక్షణ, భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నొక్కి చెప్పారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, పనులు జరిగే చోట ఉండే పరిసరాల దృష్ట్యా పిల్లలపై నిరంతరం నిఘా ఉంచాలని, వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూలీలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల భద్రతతో పాటు, వారి పిల్లల రక్షణ కోసం పోలీసు శాఖ ఇలా క్షేత్రస్థాయికి వచ్చి అవగాహన కల్పించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత సంఘాల ధర్నా



**మడకశర - సూర్య వాస్తవం :** మడకశిర ఆర్‌డీఓ కార్యాలయం. ఎదుట దళిత సంఘాలు ధర్నా నిర్వహించాయి. నెల రోజుల క్రితం గుడిబండ మండలం మందలపల్లి గ్రామానికి చెందిన విజయ్ భాస్కర్ అనే దళిత యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విజయ్ భాస్కర్ మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. ఘటన జరిగి నెల రోజులు గడుస్తున్నా పోలీసులు సరైన రీతిలో స్పందించకపోవడంతో, న్యాయం కోరుతూ దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ధర్నా చేపట్టారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**మడకశిర - సూర్య వాస్తవం:** రొళ్ల ఇటీవల రాత్రి కురిసిన భారీ వర్షానికి రొళ్ల మండలం, కాకి పంచాయతీ పరిధిలోని లక్కప్పనపల్లి వడ్రహట్టి గ్రామానికి చెందిన వీరనాగమ్మ, కిష్టప్పల పూరి గుడిసె పూర్తిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆ నిరుపేద కుటుంబం నివాసం కోల్పోయి రోడ్డున పడింది.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మానవత్వంతో స్పందించారు. ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో ఆయన తక్షణ సహాయాన్ని ప్రకటించారు.రూ. 10,000 పది వేల రూపాయలు సహాయం శుక్రవారం రోజున మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా బాధితులకు ఈ నగదును అందజేశారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )